క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

చెన్నూరు : మండలంలోని శివాలపల్లె దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ గణపతి హనుమ సమేత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.వైఎస్సార్ సీపీ నాయకులు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని పూజలు చేశారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక


పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న వీరశివారెడ్డి, ఎస్‌వి సతీష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు

సింహాద్రిపురం : మండలంలోని బిదినంచెర్ల, హిమకుంట్ల గ్రామాల్లోని టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి, గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సి.గోపాల్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, సాయికుమార్, శంకర్, రామాంజల్, బాబు, కొండయ్య, వెంకట్‌రెడ్డి, రామాంజల్‌రెడ్డిలు శనివారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, ఎస్‌వీ సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కిషోర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..


కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని ఇల్లూరు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు శనివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సమక్షంలో ఆ గ్రామ పార్టీ నాయకుడు మోపూరి దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. శుక్రవారం బీజేపీలోకి చేరిన వారిలో మరళ కొందరు వైఎస్సార్‌సీపీ విధివిధానాలు మెచ్చి వైఎస్సార్‌సీపీలోకి వచ్చినట్లు పార్టీ నాయకుడు దస్తగిరిరెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రఘురామ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మునిస్వామి, శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డిలు ఉన్నారు.

మీ యాత్ర ఫ్లాప్ షో అని తేలిపోయింది

–షర్మిలా వ్యాఖ్యలపై సీనియర్ నాయకుడు హృషికేశవరెడ్డి విమర్శలు

జమ్మలమడుగు : చంద్రబాబు ఆడించే డ్రామాలో షర్మిల యాత్ర ఫ్లాప్ షో అని తేలిపోయిందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు హృషికేశవరెడ్డి తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా వైఎస్ అవినాష్‌రెడ్డిపై చేసిన విమర్శలపై ఆయన స్పందించి మాట్లాడారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా మేము మిమ్మల్ని గౌరవిస్తాము. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన సోదరుడైన వైఎస్ వివేకానందరెడ్డిని ఎంత ప్రేమగా చూసుకుంటూ వచ్చారో ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన సోదరుడు వైఎస్ అవినాష్ రెడ్డిని అలాగే చూసుకుంటున్నాడన్నారు. మీరు చంద్రబాబునాయుడు చెప్పినట్లు వింటూ వైఎస్ అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిలపైన విషం కక్కుతున్నారన్నారు. ఎవరు ఎలాంటి వారో ప్రజలకు తెలుసు అన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకనే సీఎంపై దాడి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రోజురోజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు నాయుడు, వారి అనుచరులు ఒక పథకం ప్రకారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లతో దాడి చేశారని జమ్మలమడుగు పట్టణ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హృషికేషవరెడ్డి తెలిపారు.

వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థితో అభిమానుల సెల్ఫీ


పీ రవీంద్రనాథరెడ్డితో సెల్ఫీలు దిగుతున్న మహిళలు

వల్లూరు : మండల పరిధిలోని గణేష్‌పురం గ్రామంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే, ప్రస్తుత వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తమను ఓట్లు అడగడానికి తమ ఇంటికి వచ్చిన రవీంద్రనాథరెడ్డితో సెల్ఫీలు దిగడానికి పలువురు అభిమానులు, మహిళలు ఉత్సాహం చూపారు. ఆయన కూడా వారితో కలిసి చిరునవ్వుతో సెల్ఫీలకు దిగాడు.

నేటి నుంచి ఉత్సవాలు

చెన్నూరు : స్థానిక శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రంలో ఈనెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 40వ శ్రీరామనవమి వార్షిక ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి


గంగాయపల్లెలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి


పులివెందులలో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


పెర్నపాడులో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ పథకాల సారథిగా నిలిచిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. మండల పరిధిలోని గణేష్‌పురం, ఏ ఓబాయపల్లె, గంగాయపల్లె, బోరెడ్డిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి శనివారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అందరికీ మేలు చేసే జగన్ రెండవ సారి సీఎం అయ్యేలా పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు గుర్రంపాటి సుబ్బారెడ్డి, అమర్‌నాథరెడ్డి, నారాయణరెడ్డి, గోము సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మురళీరెడ్డి, బాలిరెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, చంద్రారెడ్డి, శశికుమార్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, శివరామిరెడ్డి, కిషోర్ కుమార్, రమణారెడ్డి, ఓబులేసు, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : ప్రజలు ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ జగన్‌ను సీఎం చేసుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలసి బ్రాహ్మణపల్లె, చిన్నరంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే జగన్ మళ్లీ రావాలన్నారు. ప్రతి ఒక్కరు మీ ఓటుతో పాటు ఇతరులతో కూడా జగనన్న సంక్షేమ పాలనను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లె వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్‌బాబు, కౌన్సిలర్లు కోడిరమణ, రాము, సిద్దయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి, మధురెడ్డి, సంపత్, రవి, శ్రీరాములు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మండలంలోని తుమ్మలపల్లె, రాయలాపురం, రచ్చుమర్రిపల్లె గ్రామాల్లో పులివెందుల మండల ఇన్‌చార్జి చవ్వా దుశ్యంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కౌశిక్‌రెడ్డిలు శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, సిద్దారెడ్డి, గంగాధర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, టైలర్ బాబు, వెంకటరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, బలరామిరెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పాపయ్య, దూదేకుల సంఘ కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వేణు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ఈశ్వరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : అహర్నిశలు ప్రజల క్షేమం గురించి ఆలోచించే ప్రజా నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని వెల్దుర్తి ఎస్సీ కాలనీలో పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సాయినాథ శర్మతో కలసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని మహిళలు ఆయనకు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, సర్పంచు విశ్వనాథ్, గడ్డంవారిపల్లె సహకారం సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, స్థానిక నాయకులు గంగిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఇంద్రారెడ్డి, రామాంజనేయరెడ్డి, గంగాధర్‌రెడ్డి, నక్కా నాగేశ్వర్‌రావు, గడ్డం దానమయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి కోరారు. శనివారం తిప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని తిప్పిరెడ్డిపల్లె, దర్బార్‌పేట, శివశంకరావురం, వెంకట్రామ్‌పల్లె, పెరన్నపల్లె గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను 99 శాతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి సర్పంచ్ మమత, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, నాగమల్లారెడ్డి, సుబ్బారెడ్డి, కమాల్, కమల్‌బాషా, నాగమల్లారెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలు ప్రజలను కోరారు. శనివారం మండల పరిధిలోని ఎగువతువ్వపల్లి, అలిరెడ్డిపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పులివెందుల మార్కెట్‌యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటనారాయణరెడ్డి, సర్పంచ్ నాగార్జున, మాజీ సర్పంచ్ నాగసుబ్బారెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, తుషార్ నాగిరెడ్డి, కసిరెడ్డి ఆది, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన బిదినంచెర్ల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందడుగు వేశారన్నారు. ఇలాంటి పాలన చూడాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ ఎన్నికల ప్రచారాన్ని పులివెందుల వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఝాన్సీరాణి బ్రహ్మానందరెడ్డి, కేశవరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, ప్రణవ్‌రెడ్డి, చైతన్య రెడ్డి, కరెంటు పుల్లారెడ్డి, శ్యాము, కృపాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి అంటూ మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. మండలంలోని ఇంటిఓబయ్యపల్లె, రామాపురం, కమ్మవారిపల్లె గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ గ్రామ సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు భరోసాను కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరమణ, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు తెలిపారు. శనివారం మండలంలోని చెన్నంపల్లె, తిమ్మాపురంపేటలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, వల్లెపు చెన్నయ్య, చెన్నారెడ్డి, హరికృష్ణారెడ్డి, ప్రతాప్, రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు బండి రామమునిరెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, జేసీసీ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, గోటూరు వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, డాక్టర్ వై.సతీష్‌రెడ్డిలు ప్రజలను కోరారు. మండలంలోని పెర్నపాడు, గొల్లలగూడూరు గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె. వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగెళ్ల సత్యప్రభావతమ్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బాబ్జాన్, సర్పంచులు కాంతమ్మ, లక్ష్మీదేవి, చెన్నారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, ఈసీ మహేశ్వరరెడ్డి, యువనాయకులు పవన్ విశ్వేశ్వరరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పెండ్లిమర్రి : తిప్పిరెడ్డిపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి


తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి


వేంపల్లె : అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి


బిదనంచర్లలో అవ్వను ఓటు అడుగుతున్న వీరశివారెడ్డి

చక్రాయపేటలో..

చక్రాయపేట : చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలిపోతుందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆయన మండలంలోని కుప్పం, తాండా, దళితవాడ, నడిమిపల్లెల్లో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన రెండు ఓట్లు వేస్తే చంద్రబాబు చిత్తుచిత్తుగా ఓడిపోతాడన్నాడు. మనకు మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న, ఎంపీగా అవినాష్‌రెడ్డిలు వస్తారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా మన సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయన్నారు. అవినాష్‌రెడ్డి సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దు కుందామన్నారు. బ్రాంహణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాదరావు, ఎంపీపీ మాదవీబాలకృష్ణ, సర్పంచ్ గంగయ్య, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, నేతలు కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, రామ చంద్రారెడ్డి, దేవ, రమణారెడ్డి, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లింగాల : అవ్వను ఓటు అడుగుతున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


పులివెందుల : ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరిస్తున్న దుశ్యంత్‌రెడ్డి


వీఎన్‌పల్లె : ప్రజలను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ్ శర్మ

ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో వంద శాతం ఉత్తీర్ణత

ఎర్రగుంట్ల : మండల పరిధి చిలంకూరులో ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ టీ చంద్రశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఏడాది విద్యా సంవత్సరంలో చిలంకూరుకు ప్రభుత్వ ఇంటర్ కళాశాలను మంజూరు చేయించారు. అయితే మొదటి సంవత్సరంలోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీ గ్రూపు గాయత్రి విద్యార్థిని 470కి 412 మార్కులు, ఎస్.ఆఫ్రిన్ 470కి 411 మార్కులు, సీఈసీ గ్రూపులో డి.భారతి 500కి 313 మార్కులు సాధించారన్నారు. అధ్యాపక బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించామని ఆయన తెలిపారు.


వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కుటుంబానికి అండగా ఉంటాం

తొండూరు : మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన మల్లేల చెన్నమ్మ (52) శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి ఇనగలూరు గ్రామానికి చేరుకుని చెన్నమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. భర్త నాగరాజు, పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ సురేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటింటా ప్రచారం

వీరపునాయునిపల్లె : మండలంలోని బుసిరెడ్డిపల్లె, యరమలపల్లె, పోచరంరెడ్డిపల్లె గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సాయినాథ్ శర్మ ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటలకు బుసిరెడ్డిపల్లె, మధ్యాహ్నం 2 గంటలకు పోచంరెడ్డిపల్లె, 4 గంటలకు యరమలపల్లె గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు పోట్లదుర్తిలో..

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఆదివారం ఉదయం ఎన్నిక ప్రచారంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు.

నేడు లింగాలలో..

లింగాల : మండలంలోని దిగువపల్లె, ఎగువపల్లె గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారని మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ రమాదేవిలు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రగుంట్ల : శ్రీ క్రోధినామా సంవత్సర సందర్భంగా హిందూ ఉపాధ్యాయ సమితి ప్రచురించిన నూతన క్యాలెండర్‌ను ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ త్రివిక్రమరెడ్డి, జేడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామాంజనేయరెడ్డిలు కళాశాల ఆవరణలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పండుగను హిందూ ధర్మాన్ని కాపాడిన మహనీయుల చిత్ర పటాలతో హిందూ సంప్రదాయం తెలుపుతూ ఈ క్యాలెండర్ ప్రచురించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

షర్మిల నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

● వచ్చేది జగనన్న ప్రభుత్వమే ● మహిళా కౌన్సిలర్లు


మీడియాతో మాట్లాడుతున్న మహిళా కౌన్సిలర్లు

పులివెందుల టౌన్ : షర్మిల నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని ఏదిపడితే అది మాట్లాడటం సరికాదని.. వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని పులివెందుల మహిళా కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, శ్యామల, గాజుల శైలజ, సలీమా, షాహీదా, కాంతమ్మ, గుల్జార్ భేగం, రాజేశ్వరి, గంగాలక్ష్మిలు తెలిపారు. శనివారం వారు వైఎస్ మనోహర్‌రెడ్డి స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ షర్మిల పులివెందులలో నిర్వహించిన బస్సుయాత్రలో మాట్లాడుతూ పదేపదే వైఎస్ అవినాష్‌రెడ్డి గురించి మాట్లాడటం తగదని, హంతకునిగా ముద్ర వేస్తూ మాట్లాడటం సరికాదన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎలాంటి వాడో ప్రజలందరికి తెలుసన్నారు. నోరు ఉందికదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నావు.. పద్ధతి మార్చుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది తిట్లపురాణం వినిపించేందుకా.. కాంగ్రెస్‌లో ఏపథకాలు ఇస్తున్నావు.. అభివృద్ధి చేయడం మాట్లాడాలికానీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురించి మాట్లాడటం సరికాదన్నారు. వాటిని తేల్చడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. మీరు చేస్తున్న మేలు గురించి మాట్లాడి ఓట్లు వేయించుకోవాలి కానీ.. హత్యా రాజకీయాలు చేసేందుకు పార్టీలోకి వచ్చావా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో నీకు ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. కుటుంబ కలహాలు ఎవైనా ఉండచ్చు కానీ ఏదిపడితే అది మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు ఎంత అభివృద్ధి జరిగిందో చూడాలన్నారు. వైఎస్ వివేకాను నువ్వు వేసుకున్న గుడ్డలు మావి అని ఇంటినుంచి బయటకు పంపించిన నీవు ఈ రోజు వివేకానందరెడ్డి గురించి మాట్లాడుతున్నావు. ఇన్నిరోజులు ఎక్కడ ఉన్నావు షర్మిలమ్మా అన్నారు. ఎన్నికల ప్రచారంలో మీ మేనిఫెస్టో గురించి ప్రజలకు చెప్పుకోవాలే తప్ప ఎక్కడ చూసినా అవినాష్‌రెడ్డి గురించి మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. అభివృద్ధి ఏమిటో చూడాలంటే పులివెందులలో తిరిగితే తెలుస్తుందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, నువ్వు ఎందుకు చూసినదానిలా పదేపదే అవే మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. లేకపోతే మీ ప్రచారంలోనే నీకు ప్రజలు బుద్ధిచెప్తారన్నారు.